# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సందర్శన

**– రైతులను ఇబ్బంది పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**
**– కొనుగోలు కేంద్రాల ఆలస్యం వల్ల రైతులు ఎకరానికి 15 వేల నుండి 20 వేల నష్టం**
**– భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి**



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కథలాపూర్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి సందర్శించారు రైతులు అనేక రోజులుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వేగవంతంగా కొనుగోలు చేయాలని కోరుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు మండల కేంద్రంలో కొనుగోలు ఎక్కువగా చేయలేదు కేవలం రెండు లారీల మొక్కజొన్న మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది రైతులు అనేక కష్టాలతో మొక్కజొన్న పంటను పండిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయవలసి ఉండే కానీ ఆలస్యం కావడం వల్ల రైతులు ఇతర వ్యాపారులకు దళారులకు మొక్కజొన్న అమ్ముకోవడం జరిగింది దాదాపు 1800 రూపాయలకు మాత్రమే మొక్కజొన్న విక్రయించుకోవడం జరిగింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి ధర 2400 రూపాయలు ఉండగా దళారులకు కేవలం 1800 రూపాయలకు అమ్ముకోవడం ద్వారా సుమారు ఒక ఎకరానికి 15 వేల నుండి 20 వేల రూపాయలు నష్టపోవడం జరిగింది ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని వానాకాలంలో నవంబర్ నెల నుండి డిసెంబర్ నెల వరకు వేసవికాలంలో మార్చి నెల నుండి మే నెల వరకు మొక్కజొన్న కొనుగోలును మార్కెట్ ద్వారా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు రానున్న రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ఎలాంటి కటింగు లేకుండా వెంట వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో రైతులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్ర పరిశీలనలో కథనాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు రాజమడుగు వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీ నాయకులు గాంధారి శ్రీనివాస్ ప్రసాద్ కాసోజు ప్రతాప్ మహేష్ తెడ్డు మహేష్ జీవన్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20వ తేదీన కెసిఆర్ భారీ బహిరంగ సభ...

**– కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం...**
**– భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు**



జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో కెసిఆర్ బహిరంగ సభ సన్నాహక సమావేశంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించారు ఈనెల 20వ తేదీన జగిత్యాల లో జరగబోయే కేసీఆర్ బహిరంగ సభను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాబు రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభను ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించే వేదికగా మార్చాలని తెలిపారు ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ లో చేరబోతున్నారని తెలిపారు భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు అలాగే ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేయాలని యువతను పెద్ద ఎత్తున సభకు ప్రజలను తీసుకురావాలని నాయకులు కోరారు సభ విజయవంతం కోసం మండల గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో పని చేయాలని ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలిపారు కార్యకర్తలంతా ఐక్యతతో కృషి చేసి సభను ఘన విజయంగా నిలపాలని కార్యక్రమం నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నాయకులు సూచించారు సభను చారిత్రాత్మక విజయంగా నిలిపి పార్టీకి మరింత బలం చేకూర్చాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాబు రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

**– పీఎం శ్రీ ఎంపిపిఎస్ పొతారం**



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోతారం పీఎంశ్రీ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులచే హర్యానా సాంస్కృతిక నృత్యాలు పాటలు ప్రదర్శించబడ్డాయి అనంతరం తెలంగాణ హర్యానా సంస్కృతులను ప్రతిబింబించే ఆహార పదార్థాలు వేషధారణ నృత్యాలు పండుగలు చారిత్రక కట్టడాలు ముఖ్యమైన ప్రముఖుల యొక్క అంశాలు పిల్లలచే ప్రదర్శించబడ్డాయిఇట్టి కార్యక్రమాలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు విద్యార్థుల్లో చిన్నతనం నుండే భిన్నత్వంలో ఏకత్వం పై అవగాహన కల్పించేందుకు సంప్రదాయాలను గౌరవిస్తూ విద్యార్థులలో ఐక్యత భావాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ ధర్మపురి స్వప్న జలంధర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ లు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు జరగడం అభినందనీయమని పిల్లలు చక్కగా తెలంగాణ హర్యానా సాంస్కృతిక సాంప్రదాయాల వేషధారణను వివరించడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని వేషధారణ చాలా బాగుందని కొనియాడారు ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారులకు ఉచితంగా దుస్తులు అల్పాహారం భోజనాలు పుస్తకాలు అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో నవోదు పెంచాలని కోరారు అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి విభిన్నమైన కార్యక్రమాలు పిల్లల్లో పాఠశాల పట్ల ఇష్టాన్ని పెంచుతాయని తెలిపారు పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు అనంతరం మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ పిల్లలు చక్కటి ప్రదర్శనలు ఇచ్చారని భిన్నత్వంలో ఏకత్వం లాంటి భావన చిన్నప్పటి నుండే అలవడుతుందని ప్రశంసించారు ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలు చూసి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా స్టేషనరీ ఐటమ్స్ బహుమతులుగా అందజేశారు ఈ వినూత్న కార్యక్రమం నిర్వహించిన పాఠశాల సిబ్బందిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మపురి స్వప్న జలంధర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ తో పాటు ఆప్ చైర్మన్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కిషన్ రావు ఎస్ ఎం సి మాజీ చైర్మన్ పులి హరిప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం సి ఆర్ పి లు ఏం ఆర్ సి సిబ్బంది గ్రామ పెద్దలు నరేందర్ విద్యార్థులు గ్రామ విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

# నిరాదరిస్తున్న కూతురుపై తండ్రి ఫిర్యాదు...



జగిత్యాల ఎప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) తన కూతురు మాధవి జగిత్యాల జంబిగద్దె వద్ద ఉన్న కోట్ల విలువైన తన ఆస్తిని గిఫ్ట్ డీడి చేయించుకొని పోషించడం లేదంటూ అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేసి తన పేరిట మార్పించాలని రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లింగారావు (80) అనే వృద్ధుడు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి జగిత్యాల ఆర్డీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోట వసంత కు ఫిర్యాదు చేశారు సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఆయన విలేకరులకు తన గోడు వినిపించారు తనకు సంబందించిన ఆస్తి గిఫ్ట్ డిడి చేయించుకొని ప్రతి నెల పోషణ వైద్య ఖర్చులు ఇవ్వకపోవడంతో వృద్ధులమైన తల్లిదండ్రులం పలు ఆర్థిక శారీరక ఇబ్బందులు పడుతున్నామని అట్టి గిఫ్ట్ డీడి రద్దు చేసి తిరిగి నా పేరిట మార్పించి తగు చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో కలెక్టర్ ఎస్పీ లకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పిసి హన్మంత్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు ఎండి యాకూబ్ ప్రకాష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరైవ్ అలైవ్ కార్యక్రమ నిర్వహణ



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి విచ్చేసి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ఎంతో ముఖ్యమని ఇది ప్రాణాలను కాపాడగలదని తెలిపారు అలాగే కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు అలాగే యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సోషల్ మీడియా వేదికలైన ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో అపరిచితులతో పరిచయాలు పెంచుకుని ప్రేమ పేరుతో ఇబ్బందుల్లో పడకూడదని సూచించారు మంచి భవిష్యత్తు కోసం చదువుపై దృష్టి పెట్టాలని తెలిపారు.

విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద రావు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**– ప్రిన్సిపల్ సెక్రటరీని ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్**



జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ లో బుధవారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ అభివృధి విషయంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ (సిడిఎం) శ్రీదేవి ని కలిసి యుఐడిఎఫ్ ఫండ్స్ లో విదివిదానాల గురించి అందులో ఉన్న జాప్యల గురించి జగిత్యాల మున్సిపల్ లో సిబ్బంది కోరుత ఉందని కోరగా సానుకూలంగా స్పందించిన శ్రీదేవి తొందర్లోనే వీటన్నిటికి పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి జగిత్యాల లో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాల గురించి కూడా చర్చించి జగిత్యాలలో వివిధ అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని త్వరలోనే జగిత్యాల నియోజకవర్గానికి వస్తానని తెలియజేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ప్రిన్సిపాల్ సెక్రెటరీ (సిడిఎం) శ్రీదేవి కి జగిత్యాల నియోజకవర్గం ప్రజల పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలియజేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**– 1996 – 97 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం గంభీర్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 – 97 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం అంతా ఒకచోట సమావేశమై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు బాల్యంలో వారు చేసిన చిలిపి చేష్టలు ఆడి పాడిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా ఆహ్లాదంగా గడిపారు.

అందర్నీ ఒకచోట చేర్చేందుకు కృషిచేసిన మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో పులి హరిప్రసాద్ తోపాటు విజయ్ అంజాగౌడ్ శేఖర్ గౌడ్ కిష్టయ్య గౌడ్ ప్రసాద్ గౌడ్ కడ శీను ప్రసాద్ ఇబ్రహీం గోపాల్ రావు దశరథ్ సతీష్ గౌడ్ శ్రీనివాస్ ముంజ శ్రీను తిరుపతి శంకర్ శ్రీనివాసరావు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

**– అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విస్తృత రోడ్డు భద్రత అవగాహన**



జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అలవరచుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చనే లక్ష్యంతో అరైవ్ అలైవ్ కార్యక్రమం కింద జిల్లా సుపరెండెంట్ ఆఫ్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మూడవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు డియర్ పేరెంట్స్ ప్లీజ్ బై ఏ హెల్మెట్ ఫర్ మీ అండ్ మామ్ అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని సూచించారు. అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగం ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం స్కూల్ కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకుని జాగ్రత్తగా రోడ్డు దాటడం స్కూల్ బస్సులో ఎక్కడం దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగం వంటి అలవాట్లు నిత్య జీవితంలో పాటించాలని సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు బంధువులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాల పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సందర్శన

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించి రైతులతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా ఇంకా కొనుగోడు ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోలు చేసిన మొక్కజొన్న సంచులను త్వరగా లోడింగ్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూడా శ్రీకాంత్ రెడ్డి కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లాల వెంకటరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు భూస రాజేష్ ఎలిసిరాజు గూడ ఐలాపూర్ భూమారెడ్డి గూడ రాజారెడ్డి విట్టల వంశీ కళ్యాణ్ సత్య రెడ్డి రేపటి శేఖర్ తిమ్మని రాములు వాల్గోట్ నరేష్ బజ్జి సంజీవ్ కనుక జగన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కోర్సుల ప్రారంభం

జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా 20 ఏప్రిల్ 2026 నుండి రెండు వారాల స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ కోర్సుల కార్యక్రమాలు ప్రారంభించనున్నారు ఇట్టి 4 వ బ్యాచ్ ఈనెల 20వ తేదీన ప్రారంభిస్తారు కాబట్టి ఆసక్తిగల విద్యార్థులు జాయిన్ కాగలరు. కోర్స్ వివరాలు: బేసిక్ కోర్స్ ఆన్ సి ఎన్ సి లాథె (CNC LATHE) మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామ్మింగ్ అవార్నెస్ కోర్స్ ఆన్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ జూనియర్ రోబోట్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రాముర్ ఏ ఆర్ సి వెల్డింగ్ బేసిక్ కోర్స్ ఆన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ జూనియర్ ప్రోడక్ట్ డిజైనర్ ఉసింగ్ సిఏడి –2డి అండ్ 3డి ఫీచర్స్ 4వ, బ్యాచ్ ప్రారంభ తేది 20 4 2026 ఈ అవకాశన్ని సద్వినియోగం చేస్కోవాలని ప్రభుత్వ ఐటిఐ /ఏటీసీ కళాశాల ప్రిన్సిపాల్ గంట్యాల రవిందర్ తెలియపరిచారు ఈ 5 ట్రేడ్స్ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలను పొందవచ్చును వివరాల కొరకు సంప్రదించాలిసిన ఫోన్ నెంబర్ 8328509488.

## ఒకే తేదీన జన్మించిన ముగ్గురు పిల్లలు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

**అభినందించిన మున్సిపల్ చైర్మన్ పెండం శ్రీ లక్ష్మీ రామానంద్, కమిషనర్ కాటం భాస్కర్, కౌన్సిలర్ బీరం భరత రెడ్డి.**




నర్సంపేట, ఏప్రిల్ 15:నర్సంపేట పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన చిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో స్థానం సంపాదించడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ బీరం భరత రెడ్డి అభినందనలు తెలిపారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ -- మౌనిక దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో అక్షర (03 జూన్ 2020), అర్జున్ (03 జూన్ 2022), ఆదిత్య (03 జూన్ 2024) ఒకే తేదీన, రెండేళ్ల వ్యవధిలో జన్మించడం విశేషం. ఈ ప్రత్యేకతతో వీరు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చిన్నారి అక్షరతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల మనిషా ప్రకాష్, శ్రీరామోజు రోజా రాణి, ఇస్లావత్ రమా గోపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మంచినీళ్ల నాగరాజు, కొర్ర రాహుల్, ఉపూల శాలూమ్, దేవోజు హేమంత్, భూక్యా గణేష్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్లు అన్నీ సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**: జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు.**



మధిర ఏప్రిల్ 15 వుదయం ప్రతినిధి: గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు అన్నారు.మండలంలోని మాటూరు గ్రామంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.మట్టి రోడ్లు అన్నీ సీసీ రోడ్లను చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు.అదేవిధంగా మధిర నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి,కపిలవాయి సత్యనారాయణ రాజు,మాజీ ఎంపీపీ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు, మేడిశెట్టి ఎర్ర నాగేశ్వరరావు,రాయబారపు పుల్లయ్య,కాశీ కోటేశ్వరరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్, గ్రామ వార్డు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేశవపురం గ్రామంలో పలు బాధిత కుటుంబలను పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి): మండలం కేశవపురం గ్రామంలోఇటీవల పలు అనారోగ్య కారణలతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అయిన చిలుముల సోమయ్య, తుల్లా కొమురయ్య, నల్లబోతుల ఐలమళ్ళు, మద్యల మల్లయ్య, ఒగ్గుల సురేష్ ల కుటుంబ సభ్యులను పరామర్శించి, మరియు అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నల్లబోతుల సరోజన ను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు చందు రామ్, సంకినేని ఎల్లస్వామి,స్థానిక నాయకులు ములుగురి పున్నమయ్య, జలగం మల్లయ్య, అలుగోజు రమేష్, వంకుడోత్ బాలు, సాంబరాజు, నవీన్, ఐ వెంకన్న, గాజుల రవీందర్, గోలి చంద్రా రెడ్డి, శ్రీను, వెంకన్న, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి మేడిగడ్డ పర్యటన

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ బుధవారం పరిశీలించారు.సీఎం బహిరంగ సభ నిర్వహణకు అనువుగా ఉన్న కాటారం మండలం నస్తూర్ పల్లిలో సభా వేదిక, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలను అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు




కాటారం ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ వేదికగా జర్నలిస్టులు జాతీయస్థాయి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో బుధవారం ఈ నెల 23,24 తేదీలలో నిర్వహించే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఇండియా) (ఎన్‌యూజే(ఐ)) జాతీయ సమావేశాల వాల్ పోస్టర్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఎన్‌యూజే(ఐ) అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల జర్నలిస్ట్ ప్రతినిధులు హాజరయ్యేలా,హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.జర్నలిస్టుల సమస్యలపై చర్చించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ఆకాంక్షిస్తూ,కార్యక్రమ నిర్వాహకులైన టీఎస్‌జేయూ రాష్ట్ర,జిల్లా కమిటీలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షుడు అరిగేల జనార్ధన్,గట్టు రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన భద్రత మన బాధ్యత

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాయకులకు అవగాహన**



భూపాలపల్లి ఏప్రిల్ 15 (వుదయం విలేకరి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సర్పంచులకు, కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నియంత్రణ మరియు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రాష్ట్రంలో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రత, నేరాల నివారణపై సర్పంచులు మరియు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది యువతలో సానుకూల మార్పు తీసుకురావడంలో గ్రామ స్థాయి నాయకత్వం కీలకమని పేర్కొంటూ, సర్పంచులు ముందుండి యువతను సరైన దిశలో నడిపించాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న వారి వివరాలను పోలీసులకు తెలియజేసి సమాజాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని కోరారు.అదేవిధంగా, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో వాటి ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు బయలుదేరిన వాకర్స్ అసోసియేషన్



ఏప్రిల్ 15: వుదయం ప్రతినిధి నర్సంపేట నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రసిద్ధ గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు సభ్యులు ఉత్సాహంగా బయలుదేరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమ్మక్క-సారలమ్మ తల్లుల దర్శనం చేసుకోని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ప్రయాణానికి ముందు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మేడారం జాతర తెలంగాణలోనే కాక దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన పుణ్యక్షేత్రమని, ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో పాల్గొనాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ తెలిపారు. ఈ యాత్రలో భాగంగా ప్రధాన కార్యదర్శి మోతే ఇంద్రసేనా రెడ్డి, డాక్టర్ గోపాల్, డాక్టర్ వి వి.ఎం. జయుడు, సుబ్బారావు, జక్క రవీందర్ సామూహికంగా పూజలు నిర్వహించి, సమాజ శ్రేయస్సు, ప్రజల సంక్షేమం కోసం వనదేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు అలాగే ప్రయాణంలో క్రమశిక్షణ పాటిస్తూ, భద్రతా నియమాలు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. సమాజంలో నేటి యువత మరియు పెద్దలు పిల్లలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్యం రక్షించుకోవడం కోసం వాకింగ్, ఎక్సర్‌సైజ్ అనేది ఎంతో ప్రేరణ ఇస్తుందని ఈ ప్రేరణతో మేమందరం కలిసికట్టుగా ఒక గ్రూప్ గా ఏర్పడి ప్రతి సభ్యుడి బాగోగులు మంచి చెడులు తెలుసుకుంటూ సమాజంలో ఒకరికొకరం తోడుంటూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల విరాళాలతో కళకళలాడిన భద్రాచలం దేవస్థానం



భద్రాచలం,15 (వుదయం ప్రతినిధి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో ఈరోజు నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమం ఘనంగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య జరిగింది. మొత్తం 36 రోజులపాటు భక్తులు సమర్పించిన హుండీ విరాళాలను లెక్కించగా రూ.1,56,91,971 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి దామోదరావు తెలిపారు. ఈ భారీ ఆదాయం భక్తుల అచంచల భక్తి, విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. హుండీలో సమర్పించిన బంగారం 0.071 గ్రాములు, వెండి 1 కిలో 280 గ్రాములు గా నమోదయ్యాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు తమ కానుకలను సమర్పించడం విశేషం. విదేశీ కరెన్సీ రూపంలో అమెరికా డాలర్లు 34, కెనడా డాలర్ 1, మలేషియా రింగిట్‌లు 196, యూఏఈ దిర్హామ్‌లు 100, సింగపూర్ 27, ఇంగ్లాండ్ 80, సౌదీ అరేబియా 50, ఆస్ట్రేలియా 50గా లెక్కించారు. హుండీ లెక్కింపు ప్రక్రియను ఆలయ ఈఓ దామోదరావు పర్యవేక్షణలో, సిబ్బంది, భక్తుల సమక్షంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. ప్రతి రూపాయి సక్రమంగా లెక్కించబడేలా ప్రత్యేక యంత్రాలు, సిబ్బంది సహకారంతో జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా క్రమబద్ధంగా నిర్వహించబడింది. ఇటీవల ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, వారాంతాలు మరియు సెలవు దినాలలో భక్తుల రద్దీ అధికంగా ఉండటం హుండీ ఆదాయం పెరగడానికి ప్రధాన కారణమని కార్యనిర్వహణ అధికారి దామోదరావు పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీరామనవమి వంటి పర్వదినాల సమయంలో భక్తుల సందడి మరింతగా పెరిగి విరాళాలు గణనీయంగా నమోదయ్యాయి. ఈ ఆదాయాన్ని దేవస్థాన అభివృద్ధి, ఆలయ పునర్నిర్మాణ పనులు, నిత్యాన్నదానం, భక్తులకు సౌకర్యాల విస్తరణ, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు, క్యూలైన్ల అభివృద్ధి వంటి కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు ఈఓ దామోదరావు తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా, భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సేవలను విస్తరించడం, ఆన్‌లైన్ సేవల ద్వారా విరాళాలు స్వీకరించడం, దర్శన వ్యవస్థను సులభతరం చేయడం వంటి చర్యలు కూడా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. భక్తులు సమర్పిస్తున్న ప్రతి విరాళం దేవస్థాన అభివృద్ధికి దోహదపడుతుందని, ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని కార్యనిర్వహణ అధికారి దామోదరావు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పారదర్శకంగా, సమర్థవంతంగా హుండీ లెక్కింపు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# చాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**- విగ్రహ దాత యెల్లంల సంజీవరెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే**

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం జిల్లా ప్రతినిధి : మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. చాడ గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహనీయుల ఆశయాలు ఆచరణీయం విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సాధికారత కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగం వల్లనే నేడు సామాన్యులకు సమాన హక్కులు దక్కుతున్నాయని అన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దాతృత్వాన్ని చాటుకున్న యెల్లంల సంజీవరెడ్డి ఈ విగ్రహాన్ని స్వచ్ఛందంగా విరాళంగా అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ని ఎమ్మెల్యే, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. మహనీయుల స్మృతిని చాటడంలో సంజీవరెడ్డి చూపిన చొరవ అందరికీ ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు చాడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగంపై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు -- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)సుజాతానగర్ మండలం మర్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి, అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మౌనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా, వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అన్ని నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక



చండూరు, ఏప్రిల్ 15 (వుదయం): చండూరు మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలను నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించారు. మున్సిపల్ శాఖపై అవగాహన, అనుభవం కలిగిన వారిని ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా మొగుదల సత్తమ్మ, కల్లెట్ల చంద్రకళలను కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగే మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ షేక్ ఖలీల్, మహమ్మద్ సలీమాలను కూడా కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక చేశారు.ఈ ఎన్నికల ప్రక్రియను మున్సిపల్ అధికారులు పర్యవేక్షణలో పారదర్శకంగా, సజావుగా నిర్వహించారు. ఎన్నికైన సభ్యులు మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లేశం ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా సేవలో నిబద్ధతతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం:మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత




మధిర, ఏప్రిల్ 15, వుదయం ప్రతినిధి: ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారమే లక్ష్యంగా మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం పనిచేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.మధిర ట్యాంక్ బండపై పేరుకుపోయిన, పారిశుధ్యం,రోడ్డు మరమ్మతులు,విద్యుత్ దీపాల సమస్యల పట్ల దృష్టి సారించిన చైర్మన్ సుజాత ఆ వార్డు కౌన్సిలర్ రేవతితో కలిసి బుధవారం పనులు ప్రారంభించారు.ఈ మేరకు కార్మికులు ట్యాంకు బండపై దీపాలు,పగిలిపోయిన రోడ్డు మరమ్మతులను పూర్తి చేసి కంపచెట్లను తొలగించారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,మధిర ట్యాంక్ బండకు వచ్చే ప్రజలకు మంచి వాతావరణం,ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలు త్వరలో చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,ఎలక్ట్రీషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**





కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థి నవోదయకు ఎంపిక కావడంతో ఆ విద్యార్థిని దొమ్మటి మాన్విత బుధవారం శాలువాతో సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం అదే గ్రామానికి చెందిన నేరెళ్ల విక్రాంత్ రెడ్డి ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించగా పార్టీ విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినందించారు అనంతరం ఇటీవల ద్విచక్ర వాహనం పై నుండి పడిన కాంగ్రెస్ కార్యకర్త సంఘని రాజేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ కార్యకర్త దాసరి లక్ష్మీనారాయణ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రాజ్యం నేరెళ్ల రామ్మోహన్ మేకల శ్రీనివాస్ కాశిరెడ్డి వార్డు మెంబర్లు అల్లపు గంగాధర్ బోధనపు కిరణ్ నారాయణ రాజశేఖర్ ఐలేని జగదీశ్వర్ రెడ్డి పెద్ది సత్యం రెడ్డి నరేందర్ గౌడ్ సోహెల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




జగిత్యాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశిష్ట ఫలితాలు సాధించాయి ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత తో కలిసి అభినందించి ప్రశంసించారు వారి కృషి పట్టుదల ప్రశంసనీయమని పేర్కొన్నారు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో కేజీబీవీ రాయికల్‌కు చెందిన ఎస్ శృతి 1000 మార్కులకు 988 మార్కులు సాధించింది ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో కే కార్తీక 500 మార్కులకు 492 మార్కులు సాధించారు ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు జిల్లాకు గర్వకారణమని తెలిపారు ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థినుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ సంవత్సరం ఫలితాలు గత సంవత్సరాలతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయని తెలిపారు జగిత్యాల జిల్లాలోని మొత్తం 12 కేజీబీవీ లలో ప్రథమ సంవత్సరంలో 89.52 శాతం ఉత్తీర్ణత నమోదైంది ద్వితీయ సంవత్సరంలో 92.72 శాతం ఉత్తీర్ణత సాధించారు ఈ సందర్భంగా విజేత విద్యార్థినులను సత్కరించారు అందరికీ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము సంబంధిత కోఆర్డినేటర్లు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన తీగల విక్రమ్ తల్లి ఇటీవల మరణించగా బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి కళ కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎన్నాల వెంకటరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు భూస రాజేష్ ఎలీసె రాజు ఐలాపూర్ భూమారెడ్డి గూడ రాజారెడ్డి పిట్టల వంశీ కళ్లెం సత్యం రెడ్డి శేఖర్ తిమ్మని రాములు వాల్గోట్ నరేష్ బజ్జి సంజీవ్ కనుక జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని బాలుడికి గాయాలు



అలంపూర్ ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని పాత బస్టాండ్ – ఎక్లాస్పురం రోడ్డు మార్గంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) స్కూల్ సమీపంలోని సిసి రోడ్డుపై ఈ ఘటన జరిగింది.సుమారు 10 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక బాలుడు తన సైకిల్‌పై రోడ్డుపై వెళ్తుండగా, ఎక్లాస్పురం వైపు నుండి వచ్చిన ఒక ట్రాక్టర్ అకస్మాత్తుగా బాలుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు కింద పడిపోవడంతో శరీరానికి స్వల్ప గాయాలయ్యాయి. వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.ఎస్సై శ్రీనివాస రావు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంబేద్కర్ ఆశయాలు యువతకు మార్గదర్శకం

**– న్యాయ అవగాహన సదస్సు నిర్వహణ**



సంగారెడ్డి, ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని గిరిజన బాలుర న్యాయ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను అందించారని తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పిల్లల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని, ముఖ్యంగా బాలల సంరక్షణ చట్టం, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక నిరోధక చట్టం, అలాగే భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు మరియు విధులపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అదేవిధంగా, న్యాయ పరమైన సమస్యలపై అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని, అవసరమైతే సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

**– కలెక్టర్ ఆదేశం**



సంగారెడ్డి, ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి): జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్మాణంలో ఉన్న స్కూల్ కాంపౌండ్ వాల్‌లు, పాఠశాలల మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాల పనులను నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పనిలో నాణ్యతను పాటిస్తూ ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల పురోగతి సంతృప్తికరంగా లేని చోట వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆలస్యం లేకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, ఈ పనులను ప్రాధాన్యంతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణను పెంచి పనుల నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సమావేశంలో అధికారులు తమ తమ విభాగాల పనుల పురోగతిపై వివరాలు సమర్పించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, పీడీ డిఆర్డిఏ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం

**– అగ్నిమాపక వారోత్సవాలపై అవగాహన**




సిద్దిపేట,ఏప్రిల్ 15( వుదయం): అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సిద్దిపేట అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించే కార్యక్రమం అగ్నిమాపక శాఖ అధికారి ఎస్. సంధన్న ఆదేశాల మేరకు ఇంచార్జ్ ఆఫీసర్ సికిందర్ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం, వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడం, సురక్షిత ప్రదేశానికి వెళ్లడం వంటి ప్రాథమిక చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్లు, ఎలక్ట్రికల్ పరికరాలు, నిల్వ ఉంచే జ్వలనశీల పదార్థాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.పాత బస్ స్టాండ్, బస్ డిపో మరియు ఆర్టీసీ వర్క్‌షాప్ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రదర్శనలో అగ్నిని ఎలా గుర్తించాలి, ప్రారంభ దశలోనే ఎలా అదుపులోకి తీసుకురావాలి, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలి అనే విషయాలను సిబ్బందికి ప్రత్యక్షంగా చూపించారు. అదేవిధంగా న్యూ బస్ స్టాండ్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించి, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం, ప్రాణాలను కాపాడడం, అగ్ని వ్యాప్తిని అడ్డుకోవడం వంటి చర్యలను ప్రదర్శించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి భద్రతా నియమాలు పాటించడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నిమ్జ్ భూముల స్వాధీనం వేగవంతం చేయాలి

**– కలెక్టర్ పి.ప్రావీణ్య**




సంగారెడ్డి, ఏప్రిల్ 15(వుదయం): జహీరాబాద్ పారిశ్రామిక వాడలోని జాతీయ పెట్టుబడి మరియు తయారీ మండలి (నిమ్జ్) పరిధిలో మొదటి దశలో సేకరించిన 3245 ఎకరాల భూమిని 45 రోజులలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ భూమిని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు వెంటనే అప్పగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, నిమ్జ్, టీజీఐఐసీ అధికారులు, ఏఈఓలు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో 3245 ఎకరాల భూమిని పూర్తిగా ప్రభుత్వ పొజిషన్‌లోకి తీసుకురావాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్--× పరిధిలో మిగిలి ఉన్న ఎల్గోయి, సిద్ధాపూర్, చిలేపల్లి, ముంగి, రుక్మాపూర్, హద్నూర్ గ్రామాల్లో భూములు స్వాధీనపర్చుకునేందుకు సర్వే నిర్వహణ కోసం ప్రత్యేకంగా 6 బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి బృందంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, ప్రతిరోజూ సమీక్ష ద్వారా పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఫెన్సింగ్ క్లియరెన్స్, రోడ్ల విస్తరణ పనులను సమగ్రంగా చేపట్టాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల కోత సమయాన్ని పరిగణనలోకి తీసుకుని పంటలు పూర్తయ్యిన వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ఫెన్సింగ్ తొలగించే వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. చెట్లు, పొదలు, రాళ్లు వంటి అవరోధాలను పూర్తిగా తొలగించి భూమిని సమానంగా లెవెలింగ్ చేసే పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్ల లొకేషన్‌ను వెంటనే ఖరారు చేసి విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విట్టల్, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, డీఎస్పీ సైదులు నాయక్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్, వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సేవా వారోత్సవాలు

**– ప్రజల్లో అవగాహన పెంపుకు విస్తృత కార్యక్రమాలు**



సంగారెడ్డి,(వుదయం): సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిమాపక సేవా వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలపై వివరాలు తెలియజేశారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పాంప్లెట్లను పంపిణీ చేశారు. అలాగే బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర ప్రజా ప్రదేశాల్లో అవగాహన పోస్టర్లను అంటించి అగ్ని భద్రతపై స్పష్టమైన సందేశాలను అందించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి, తమ ప్రాణాలు మరియు ఆస్తులను రక్షించుకోవాలని అధికారులు సూచించారు. జిల్లా అగ్నిమాపక అధికారి బి. నాగేశ్వరరావు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన తీగల విక్రమ్ తల్లి ఇటీవల మరణించగా బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల వారి స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు భూస రాజేష్ ఎలీసె రాజు ఐలాపూర్ భూమారెడ్డి గూడ రాజారెడ్డి పిట్టల వంశీ కళ్లెం సత్యం రెడ్డి శేఖర్ తిమ్మని రాములు వాల్గోట్ నరేష్ బజ్జి సంజీవ్ కనుక జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణం కుటుంబానికి భరోసా

**– అయిజ ఎస్సై శ్రీనివాసరావు**



అలంపూర్ ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి): జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణ కేంద్రంలో అయిజ పోలీస్ శాఖ 'అరైవ్ అలైవ్ (Arrive Alive) – మన కుటుంబాలకు ఒక హామీ' పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ మరియు శ్రీకృష్ణవేణి హై స్కూల్ నందు చేపట్టింది. ఈ ప్రచారంలో భాగంగా వాహనదారులు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా నియమాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా వాహనం నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరిస్తున్నారు. అలాగే వాహన సామర్థ్యానికి మించి ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ, "సురక్షితంగా చేరుదాం – మన కుటుంబాలకు ఒక హామీ" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా పోలీస్ యంత్రాంగం కోరుతోంది. ఈ కార్యక్రమంలో అయిజ మండల ఎంఈఓ, మండల ఎంపీడీవో , జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ సిబ్బంది, కృష్ణవేణి హై స్కూల్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, ఏబీవీపీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కోతలు షురూ...



చిన్నకోడూరు,ఏప్రిల్ 15 (వుదయం): చిన్నకోడూరు మండలంలో యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. వేసవి వేడి పెరుగుతున్న నేపథ్యంలో రైతులు తమ పంటను త్వరగా కోయించేందుకు కృషి చేస్తున్నారు. ఇటీవల అడపాదడపా కురిసిన వర్షాల కారణంగా పంటకు నష్టం కలగకుండా ముందస్తుగా కోత పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో హార్వెస్టింగ్ యంత్రాలకు భారీ డిమాండ్ నెలకొంది. ఒకేసారి అనేక గ్రామాల్లో కోతలు ప్రారంభమవడంతో యంత్రాలు అందుబాటులో లేక రైతులు ముందస్తుగా బుకింగ్‌లు చేసుకుంటున్నారు. యంత్రాల ద్వారా తక్కువ సమయంలోనే కోతలు పూర్తి కావడంతో పాటు కార్మిక వ్యయం కూడా తగ్గుతున్నదని రైతులు చెబుతున్నారు. పంట దిగుబడిపై రైతులు ఆశాభావంతో ఉన్నారు. నీటి వసతి మెరుగ్గా ఉండటంతో ఈ ఏడాది ఎకరాకు మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పల్లెల్లో వరి కుప్పలు కనిపించడం ప్రారంభమై, అన్నదాతలలో ఆనందం వెల్లివిరుస్తోంది.

